క్లుప్తంగా

సమావేశానికి తరలిరావాలి



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

మల్హర్: చేయూత పింఛన్లనుపెంపునకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా మంథనిలో ఈనెల 20న నిర్వహించే సమావేశానికి లబ్ధిదారులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ దుమ్ము వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల అధ్యక్షుడు కేసారపు నరేశ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని కొయ్యూరు, వల్లెకుంట గ్రామాల్లో పింఛన్ లబ్ధిదారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వృద్ధులకు, వితంతువులకు రూ.2వేల నుంచి రూ. 4వేలు, దివ్యాంగులకు రూ.4వేల నుంచి రూ.6వేలు, కండరాల క్షీణిత బాధితులకు రూ.15000 పెన్షన్ పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంథని సమ్మయ్య, శనిగారం సురేష్, శనిగారం రవి, ఎడ్ల సారక్క తదితరులు పాల్గొన్నారు.

ఐడీ కార్డుల అందజేత



ఐడీ కార్డులు, బెల్టులు అందజేస్తున్న సభ్యులు

కాటారం: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కృషి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఫౌండర్ కొట్టె సతీశ్ ఐడెంటి కార్డులు, బెల్టులు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సతీశ్ మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉన్నట్లు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఐడెంటి కార్డులు, బెల్టులు ధరించాలని పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. హెచ్‌ఎం రమేశ్, ఉపాధ్యాయులు గీత, ఈశ్వరీ, నర్సయ్య, ఫణిధర్, స్వయం కృషి స్వచ్ఛంద సంస్థలు సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'చర్య తీసుకోవాలి'

కాళేశ్వరం: ఉపాధ్యాయులు విద్యార్థులతో పనులు చేపిస్తూ వాళ్లను పని మనుషులుగా తయారు చేస్తున్నారని మంథని నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత శుక్రవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. మహదేవపూర్ బాలుర పాఠశాలలో విద్యార్థులతో రూములు కడిగిస్తూ, బెంచీలు మోపిస్తూ, జెండాలు కట్టిచ్చే పనులు చేయిస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో విద్యార్థులు జెండా మోస్తూ విద్యుత్ షాక్‌కు గురై 24 గంటలు గడిచిన జిల్లా అధికార యంత్రాంగం పరామర్శించకపోవడం బాధాకరం అన్నారు. ఉన్నతాధికారులు ఘటనపై విచారణ జరిపి వాస్తవాలను వెలికి తీసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

భూపాలపల్లి అర్బన్: జెండాకు వందనం చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్ రమేశ్‌బాబు



భూపాలపల్లి రూరల్: కేటీకే 1వ గనిలో..



భూపాలపల్లి రూరల్: జెండాకు వందనం చేస్తున్న అదనపు కలెక్టర్ విజయలక్ష్మి



భూపాలపల్లి రూరల్: బీజేపీ కార్యాలయంలో..



రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలలో పాటు, రాజకీయ పార్టీ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, స్వచ్ఛంద సంస్థలు, పలు యూనియన్ల ఆధ్వర్యంలో నాయకులు, అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను గుర్తు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



భూపాలపల్లి అర్బన్: జెండా ఎగురవేస్తున్న ఆర్డీఓ



భూపాలపల్లి రూరల్: జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



భూపాలపల్లి అర్బన్: మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ప్రత్యేకాధికారిణి విజయలక్ష్మి



గణపురం: కేటీపీపీలో సిబ్బందికి ప్రశంస పత్రాలు అందిస్తున్న సీఈ ప్రకాశ్



కాళేశ్వరం: హరిత హోటల్‌లో..



భూపాలపల్లి అర్బన్: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు



మల్హర్: తహసీల్దార్ కార్యాలయంలో..



చిట్యాల: జెండా ఎగురవేస్తున్న డీసీఓ వాల్యానాయక్



కాటారం: జెండా ఎగురవేస్తున్న ఎస్ఎంసీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల



మల్హర్: పెద్దతూండ్ల పాఠశాలలో..



టేకుమట్ల: తహసీల్దార్ కార్యాలయంలో..



కాటారం: తహసీల్దార్ కార్యాలయంలో..



మహదేవపూర్ తహసీల్దార్ కార్యాలయంలో..



కొత్తపల్లిగోరి తహసీల్దార్ కార్యాలయంలో..



చిట్యాల: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్



మహదేవపూర్‌లో జెండా ఎగురవేస్తున్న సీఐ



చిట్యాల: జెండా ఎగురవేస్తున్న సీఐ మల్లేశ్



గణపురం పోలీస్‌స్టేషన్‌లో..



టేకుమట్ల: పోలీస్‌స్టేషన్‌లో..



రేగొండ: జెండా ఎగురవేస్తున్న ఎస్సై



కొయ్యూరు పోలీస్‌స్టేషన్‌లో..



మొగుళ్లపల్లి: జెండా ఎగురవేస్తున్న ఎస్సై అశోక్



కాళేశ్వరం: జెండా ఎగురవేస్తున్న ఈఓ మహేశ్



రేగొండ: జెండా ఎగురవేస్తున్న ఎంపీడీఓ



కాళేశ్వరం: పీహెచ్‌సీ వద్ద..

రసాయనాలతో భూమికి నష్టం

- కానరాని మట్టి పరీక్షలు
- సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కరువు



పొలంలో యూరియా చల్లుతున్న రైతు

మల్హర్: అధిక దిగుబడి సాధించేందుకు రైతులు విరివిగా రసాయన ఎరువులు వాడుతున్నారు. పశువుల పేడ, గొర్రెలు మేకల ఎరువు, వర్మి కంపోస్టు, వానపాముల ఎరువుల తదితర సేంద్రియ ఎరువులు వాడకపోవడంతో రోజురోజుకూ భూసారం తగ్గుతోంది. మోతాదుకు మించి రసాయన ఎరువుల వాడకం నేల సహజ స్వరూపాన్ని మార్చేస్తోంది. రసాయనాల ప్రభావంతో భూమిలోని ముతక లోహాలు క్షీణిస్తున్నాయి. ఇది ముమ్ముందు ప్రమాదకరం పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆశించిన మేర రైతుల్లో సేంద్రియ వ్యవసాయంపై మొగ్గు చూపడం లేదని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. భూసార పరీక్ష కేంద్రాల్లో రైతులు మట్టి పరీక్షలు చేయిస్తే ఏ ఎరువులు ఎంత మేర వాడాలనే లెక్క ఉంటుంది. భూసార పరీక్షలతో కలిగే లాభాల గురించి రైతులకు చెబుతున్నా నిర్లక్ష్యం చేస్తున్నారని వ్యవసాయ అధికారులు వాపోతున్నారు.

మట్టి పరీక్షలు చేస్తే మేలు!

మండలం వ్యాప్తంగా 15వేల ఎకరాల్లో వరి సాగవుతుంది. నాలుగు క్లస్టర్ పరిధిలో నాలుగు రైతు వేదిక భవనాలు నిర్మించారు. క్లస్టర్ రైతు వేదికల్లో అయినా భూసార పరీక్షల నిర్వహిస్తే గ్రామాల్లోని చాలా మంది తమ పొలాల మట్టిని సేకరించి పరీక్ష చేయించే అవకాశం ఉంటుందని రైతులు తెలుపుతున్నారు. భూసార పరీక్షలకు వరగంల్‌లోని ఎక్కడో దూరానికి మట్టిని తీసుకుళ్లడం, మట్టి పరీక్ష ఫలితాల కోసం చాలారోజుల పాటు వేచి చూడడం వంటి పరిస్థితుల వల్లే రైతులు భూసార పరీక్షలకు పెద్దగా ఆసక్తి చూడపం లేదు. ఇదిలా ఉంటే రైతులు పంట మార్పిడి విధానాన్ని పాటించకపోవడంతో భూమి సహజత్వాన్ని కోల్పోతోంది. ఏడాదిలో ఒక భూమిలో కనీసం రెండే వేర్వేరు పంటలు పండించాలి. అలా చేస్తేనే అన్ని రకాల సారం పంటలకు అంది దిగుబడి పెరుగుతుంది. అలాగే రసాయన ఎరువుల వాడకం తగ్గే ఆస్కారం ఉంటుంది. వరి సాగుకు ఎకరానికి ఒక బస్తా యూరియా వాడాలి. రైతులు మూడు బస్తాలు చల్లుతున్నారు. సహజ ఎరువులను ఎంత వాడినా నేల స్వభావం మారదని, కానీ రసాయ ఎరువుల ఎంత ఎక్కువ వాడితే నేల అంత పాడై రానురాను మొక్కల ఎదుగులే లేకుండా పోతుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

సేంద్రియ ఎరువుల తయారీ విధానం

సేంద్రియ ఎరువుల తయారీ విధానం ప్రకృతి సిద్ధంగా ఉంటుంది. ఆకులు, అలమలు చెత్తచెదారం, పశువుల పేడా, ఆవు మూత్రంతో సేంద్రియ ఎరువు తయారు చేసుకోవచ్చు. ఇంటి వద్ద లేదా పొలాల వద్ద కుండీలను ఏర్పాటు చేసుకోవాలి. పైన చెప్పిన వ్యర్థలాతో కుండీల్లో వేసి 45 రోజుల పోటు పశువుల పేడను కప్పి ఉంచితే ఎరువు తయారువుతుంది. ఈ ఎరవును పంటల సాగులో వినియోగిస్తే అధిక లాభాలు పొందవచ్చు.

అవగాహన కల్పిస్తున్నాం..



రసాయన ఎరువులు ఎక్కువ వాడితే మొక్క పచ్చగా వస్తుందేమో గానీ భూసారం తగ్గుతుంది. నేల సహజ స్వరూపాన్ని కోల్పోతుంది. పశువుల పేడ, మేకల, గొర్ల ఎరువు, కోళ్ల ఎరువు వాడితే కలిగే లాభాలను రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. అయితే ఏళ్లుగా రసాయన ఎరువుల వాడకానికి అలవాటు పడిన రైతులు మా సూచనలు ఎక్కువగా పాటించడం లేదు. రైతులు పంట మార్పిడి విధానాన్ని తప్పక పాటించాలి.

– శ్రీజ, మండల వ్యవసాయ అధికారి, మల్హర్

ఎల్‌ఓసీ అందజేత



ఎల్‌ఓసీ పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి రూరల్: పట్టణానికి చెందిన గణేశ్ అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో ఆర్థిక సాయం కోసం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును కోరగా రూ.7లక్షల విలువ గల ఎల్‌ఓసీని మంజూరు చేయించారు. ఈమేరకు ఎల్‌ఓసీ పత్రాన్ని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం గణేశ్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు.

ఎగురవేస్తుండగా కిందపడిన జెండా..

చిట్యాల: స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలలో భాగంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ షేక్ ఇమామ్ బాబా జెండా ఎగురవేస్తున్న క్రమంలో జాతీయ జెండా తాడు పైపు నుంచి ఊడి పడింది. గమనించిన సిబ్బంది వెంటనే జెండా కర్రను కిందికి దింపి మళ్లీ సరి చేసి జాతీయ జెండాను ఎగురవేశారు.

ఇంటర్ టాపర్లకు నగదు పురస్కారం



టేకుమట్ల: నగదుతో పాటు ప్రశంస పత్రాన్ని అందిస్తున్న అధికారులు, నాయకులు



మొగుళ్లపల్లి: ప్రశంస పత్రం అందుకుంటున్న అజయ్

టేకుమట్ల: మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంలో 2024–25 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియేట్ పరీక్షా పలితాల్లో మేకల శిరీష(964), పుల్ల సౌమ్య(962), మార్కులు సాధించారు. కాగా, విద్యార్థులను శుక్రవారం స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్యనాయక్, చేతుల మీదుగా రూ.పదివేల నగదుతో పాటు, జ్ఞాపికను అందించారు.

మొగుళ్లపల్లి: మండలంలోని కోర్కిశాల మోడల్ స్కూల్ విద్యార్థి చందా అజయ్ ఇంటర్మీడియేట్ పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచాడు. దీంతో అజయ్‌కి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో రూ.పదివేల నగదును అందజేసి సత్కరించారని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తాళ్లపెల్లి రాకేష్ అన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

టేకుమట్ల: వర్షాలతో మండలంలోని చలివాగు, మానేరుల్లో ప్రవాహం పెరిగినందున ప్రయాణికులు దాటొద్దని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ విజయలక్ష్మి తెలిపారు. శుక్రవారం మానేరు వద్ద తహసీల్దార్ ఆదేశాల మేరకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఒడేడ్–గర్మిళ్లపల్లి మానేరులో వరద ఉధృతికి తాత్కాలిక మట్టి రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో పాటు నీటి ప్రవహం పెరిగిందని అన్నారు. లోతు ఎక్కువగా ఉండడంతో ప్రవహంలో కొట్టుకుపోయే ప్రమాదం ఉందని ఎవరూ మానేరు దాటే ప్రయత్నం చేయొద్దన్నారు.



మానేరు వద్ద ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

జవాన్‌కు సన్మానం



జవాన్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

భూపాలపల్లి రూరల్: స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం భూపాలపల్లి మండలంలోని ఆజాంనగర్‌లో గ్రామానికి చెందిన జవాన్ అలుగం బానును గ్రామస్తులు సన్మానించారు. మాజీ సర్పంచ్ బర్ల గట్టయ్య, వంగ రవీందర్, సోమిశెట్టి మహేశ్, అశోక్, శరాలు, సతీష్ దేవేందర్, శీను, శశి తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్య్ర వేడుకల్లో ఎన్‌సీసీ కెడెట్లు

మొగుళ్లపల్లి: స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన పరేడ్‌లో మండలంలోని మొట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్‌సీసీ కెడెట్లు పాల్గొన్నారు. అనంతరం వారికి కలెక్టర్ రాహుల్ శర్మ, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బెల్లయ్యనాయక్ ప్రశంస పత్రాలు అందజేశారు.



ప్రశంస పత్రాలు అందుకుంటున్న ఎన్‌సీసీ కెడెట్లు

ఘనంగా పోచమ్మ బోనాలు

ములుగు రూరల్ : జిల్లా కేంద్రంలో శ్రావణమాసంను పురస్కరించుకొని పోచమ్మ తల్లికి ఘనంగా బోనాలను సమర్పించారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని శివసత్తులు అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు బయలుదేరారు. శివసత్తుల విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి. మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు.